సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 20, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హులైన వృత్తుల వారందరూ నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన




**నల్గొండ జిల్లా బ్యూరో**

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ పథకం మంచి ఉపయోగకరమైన దని ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీ రుణం పొందవ చ్చని. సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం, మార్కెటింగ్‌తో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11000 మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వర్ రావు. ఎంఎస్ఎంఈ కో ఆర్డినేటర్ నవీన్, మెప్మా పీడి కరుణాకర్, మహిళా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, 18 కులవృత్తు సంఘాల అధ్యక్షులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ప్రారంభం

వివరాలు 8లో

# పోలీస్ గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



**నల్లగొండ జిల్లా బ్యూరో**

జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్ధం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా పోలీస్ జిల్లా కార్యాలయలంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది ఆర్జీ దారులతో ఏఎస్పీ రాములు నాయక్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌డేలో వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు, భార్యభర్తల మధ్య విబేధాలు, ఫైనాన్స్ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజలకు పోలీస్ శాఖను మరితం చేరువచేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదు దారునికి భరోసా, నమ్మంకం కలిగించాలన్నారు. ఎవరైన చట్ట వ్యతిరేక చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిం చాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య రాష్ట్రానికే ఆదర్శం





## గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ కవి రచయిత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య రాష్ట్రానికే ఆదర్శమని గవర్నర్ తమళసై సౌందర్య రాజన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా సోమవారం గవర్నర్ తమళసై సౌందర్య రాజన్ వెల్లంకి గ్రామానికి విచ్చేసి సాయి సాహితీ గ్రంధాలయాన్ని సందర్శించి అనంతరం ఏర్పాటుచేసిన సభలో అమె మాట్లాడారు, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ఉపాధ్యాయ వృత్తి చేసి రిటైర్ మెంట్ అయిన తరువాత తన సొంత నిధులతో గ్రంథాలయం ఏర్పాటుచేసి, 2 లక్షల పుస్తకాలు సమకూర్చాలని ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి మంకీ బాత్ కార్యక్రమంలో డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య చేసి కార్యక్రమలను ప్రస్తావించారని, గవర్నర్ తమళసై సౌందర్య రాజన్ అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం చాలా సంతోషమని, గవర్నర్ తమళసై సౌందర్య రాజన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పుస్తకాలు ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేస్తాయని తెలుగు విషయాలు తెలుపుతాయని జీవితంలో రాణించడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని నేటి సమాజంలోని యువత విద్యార్థులు డాక్టర్ కూరల చార్యులు

మిగతా 2లో

# మెగా జాబా మేళను సద్వినియోగం చేసుకోండి

## - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫెసిలిటి మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతనం కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్గొండలో ప్రతి యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతిరోజు వివిధ సంస్థలలో సమావేశాలు జరుపుతూ నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సి సీఈఓ సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అధికారులు తప్పక పాల్గొనాలి

## ప్రజా ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా, మండల స్థాయి అధికారులు ఆయా చోట పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏ. వెంకటరెడితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అధికారులు ఆయా చోట తప్పక పాల్గొనాలని సూచించారు. వర్షభావ పరిస్థితుల వలన వచ్చే వేసవి దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా త్రాగునీరు సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ దుబారా కాకుండా అలాగే జిపిలలో స్ట్రీట్ లైట్స్ టైమింగ్ ప్రకారం వాడకం శ్వఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలకు అందిన 319 దర ఖాస్తులలో 215 పరిష్కరించడం జరిగిందని అలాగే 104 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. ప్రజావాణిలో భూసమస్యలకు సంబంధించి అర్జీలు 24 అలాగే ఇతర శాఖలకు సంబంధించి 37 మొత్తం 51 అర్జీలు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సీఇఈ.ఓ అప్పారావు. పి.డి మధుసూధన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిటిడిఓ శంకర్, డిఎంహెచ్ఓ కోటచలం, రూపేందర్ సింగ్, ఏ.ఒ. సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద పేద విద్యార్థుల పక్షాన పోరాటం చేయాలి

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ సంఘం బలోపేతం దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద పేద విద్యార్థుల పక్షాన పోరాటం చేయాలని విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి కల్పన, సత్వర నాయహక్కులకై ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలకై విద్యార్థుల గురించి పోరాటం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా సభ్యులని నియమించడం జరిగింది. ఈ నియమించిన వారిలో జిల్లా కోఆర్డినేటర్‌గా చింతపల్లి నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ గోపి నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పెరిక చిట్టి హరి ప్రసాద్, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులుగా పగడాల శివతేజ, మహిళా విభాగం కన్వీనర్‌గా దివి యాదవని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ నల్గొండ జిల్లా కన్వీనర్ అల్లంపెల్లి కొండన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్, గౌరవ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయ సంకల్పం యాత్రను విజయవంతం చేయండి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈనెల 21న యాదగిరిగుట్టలో కేంద్ర మంత్రి వర్యులు, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చేపట్టబోయే విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయాలని యాదగిరిగుట్ట బిజెపి నాయకులు కోరారు. సోమవారం యాదగిరిగుట్టలో పట్టణంలో జవహర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి, విజయ సంకల్ప యాత్రకు బెజిపి నాయకులు, మహిళ, యువత అధిక సంఖ్యలో పాల్గొన్ని మరొసారి మోదినీని దేశ ప్రధాని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, రాష్ట కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యాక్షులు అశోక్ గౌడ్, రాఘవుల నరేందర్, చిత్తర్ల కృష్ణ, రాజమణి, కిసాన్ మోర్చ నాయకులు గుంటి సత్యం, మాల్లారెడ్డి, ఆకుల చంద్రమౌళి యాదవ్, దొమ్మాట ప్రభాకర్, భాను, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య రాష్ట్రానికే ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

ఆదర్శం తీసుకోవాలని గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కోనూరు లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ హనుమంతు కోడింతా జెడెంగే గేయా,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, సినీ రచయిత కనుకుంట్ల సుభాష్ చంద్రబోస్, జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎరోళ్ళలక్ష్మమ్మ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు రాంగయ్య, సాయి సాహితీ గ్రంథాలయం చైర్మన్ కూరెళ్ళ నర్సింహాచారి, ప్రముఖ కవి రచయిత డాక్టర్ బెల్లి యాదయ్య, కృష్ణాకౌడన్య, స్వామి పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

## బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి

## – ఈ నెల 22న విజయ సంకల్ప సభలో ముఖ్యఅతిథిగా పాల్గొననున్న గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్

## – స్థల పరిశీలన చేసిన బిజెపి నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేయండి అని బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి బిజెపి శ్రేణులకు అభిమానులను కోరారు. ఈనెల 22న మునుగోడు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే విజయ సంకల్ప యాత్ర సభ నిర్వహించే స్థలాన్నీ సోమవారం బిజేపీ శ్రేణులతో కలిసి పరిశీలించినారు. అనంతరం అయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విజయ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథిగా గోషమహాల్ శాసనసభ్యులు రాజా సింగ్ పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గం, మండలంలోని బిజెపి శ్రేణులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, మండల కన్వీనర్ బొడిగె అశోక్ గౌడ్, జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాధగోనీ నరేందర్ గౌడ్, పెంబల్ల జానయ్య, నీరుడు రాజారామ్, దుబ్బ జే.సుర్వి రాజు గౌడ్, భాస్కర్ పబ్బు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ టికెట్ గౌడ్‌లకు కేటాయించాలి

## – తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం

## రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

మోత్కూర్ మేజర్ న్యూస్ః రాజకీయ పార్టీలన్నీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గౌడులకే టికెట్లు కేటాయించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో మండల గీత కార్మికులు, గౌడ ఉద్యోగులు, మేధావులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ వ్యాప్తంగా గీత కార్మికులు, గౌడ మేధావులతో సమావేశం ఏర్పాటు చేస్తూ గౌడులను చైతన్య పరుస్తూ ప్రతి నియోజకవర్గంలో గౌడ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తామని తెలిపారు. భువనగిరి పార్లమెంట్‌లో అత్యధికంగా గౌడులు ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు గౌడ బిడ్డలకు టికెట్లు కేటాయించాలని, ఎవ రైతే గౌడ్‌లకు ఎంపీ టికెట్ ఇవ్వరో వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గూడ మధుసూధన్ గౌడ్, మోత్కూర్ సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య గౌడ్, రాచకొండ బాలరాజు గౌడ్, గుణగాని కృష్ణ గౌడ్, మెరుగు యాదగిరి గౌడ్, బుర్ర యాదగిరి గౌడ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, వల్లందాస్ లింగయ్య గౌడ్, పానుగుల్ల రవి గౌడ్, ఆకుల దయాకర్ గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, అంతటి ఉపేందర్ గౌడ్, బైరు భిక్షం గౌడ్, నర్సింహ గౌడ్, బుర్ర నర్సింహ గౌడ్, మరాటి నర్సింహ గౌడ్, మల్లేష్ గౌడ్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అండగా పిఆర్‌టీయు తెలంగాణ

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్

## పిఆర్‌టియు తెలంగాణ మునుగోడు మండల డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అండగా పిఆర్ టీయు తెలంగాణ యూనియన్ ఉంటుందని పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల విద్య వనరుల కేంద్రం ఆవరణలో పిఆర్‌టియు తెలంగాణ మునుగోడు మండల డైరీనీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఫీకి డైరీని ప్రధానం చేసినారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పిఆర్‌టియు తెలంగాణ ఉద్యోగుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తుందన్నారు. ఏ సమస్య ప్రతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గానికి తెలియచేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జనగాం వెంకన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ చంద్రం, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గొడ్డటి నర్సింహ, మిర్యాల మురళి, గౌరవ అధ్యక్షుడు స్వామి, కోశాధికారి వెంకటయ్య, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయలు మాధవ రెడ్డి, విజయ్ ప్రసాద్, నటరాజ్,వెంకట్ రెడ్డి, రవీందర్, లింగస్వామి, జాన్ రెడ్డి, మల్లయ్య, ముత్యాలు సార్, నాగేశ్వర రావు, సుమిత్ర, సునీత, పారిజాత, ధన భార్గవి, కృపా, మశ్రత్ జాన్, ఎమ్మార్సీ సిబ్బంది చంద్రమౌళి, సైదులు, నాగరాజు, బుచ్చిరాములు పాల్గొన్నారు.

# బిసి కులగణన నిర్ణయం చరిత్రాత్మకం

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ కులగణన నిర్ణయం చరిత్రాత్మక మని, కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం బీసీ యువ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ బీసీ సంఘుల ప్రతినిధులతో ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా పానుగంటి విజయ్ మాట్లాడుతూ బీసీ కులగుణన చేయడం వల్ల బీసీల యొక్క సామాజిక స్థితిగతులు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బీసీల జనాభా లెక్కలు లేనందున న్యాయ స్థానాలు రిజర్వేషన్లను కొట్టేస్తున్నాయని తెలిపారు. జనగణన వల్ల స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో, బీసీల వాటా ఎంత ఉండాలో తెలుస్తుందని, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపునకు జనగణన ఉపయోగపడుతుందనీ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కులగణనపై బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి పాటు మంత్రులు, స్థానిక ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా యావత్తు బీసీల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వేంకటేశం, క్యాబినెట్ మంత్రులకు, కులగణన పై చర్చలో పాల్గొన్న శాసన సభ్యులకు, ఆమోదానికి మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, ఎంఐఎం పార్టీల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మర్యాదపూర్వకంగా అధికారులను కలిసిన మైనార్టీ నాయకులు






హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో నూతన కమిషనర్ మహమ్మద్ మున్వర్ అలీ, ఎస్ఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డిని నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి బాబుద్దిన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.డి.బాబుద్దిన్, ఎస్.కె.గౌస్, ఎం.డి.హాశిక్ పాల్గొన్నారు.

## బైక్ పై నుండి పడి యువకుడు మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : బైక్ పై నుండి పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పృధ్వి నూతనకల్ దంతాలపల్లి ప్రధాన రహదారిపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో పృధ్వి బైక్ పై నుండి కింద పడటంతో స్పృహ కోల్పోయాడు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు పృధ్వి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జూకూరు సైదులు తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంను ప్రారంబించిన ఎమ్మెల్యే

భువనగిరి మేజర్‌న్యూస్ః నియోజక వర్గ ప్రజలకు దగ్గరగా సేవ చేయడానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయలం ఉపయోగపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం



అనిల్ కుమార్‌రెడ్డి తెల్పారు. సోమవారం నూతన క్యాంప్ కార్యలయంను మతాలకు అతీతంగా సర్వమతాధికారులు పాల్గొన్ని పూజలు నిర్వహించారు. భవగంతుడు ఎమ్మెల్యే కుంభంనకు అయుఆరోగ్యంలను ఇచ్చి, ప్రజలకు సేవ చేయాలని ప్రార్ధించారు. ఆనంతరం ఎమ్మెల్యే మాటలాడుతు నియోజక వర్గ ప్రజలకు ఈ క్యాంప్ కార్యలయం అనుకులంగా ఉంటుందని, ప్రజా సమస్యలను ఇక్కడ నుండే ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరుగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల, భువనగిరి మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్, మాజీ భువనగిరి మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్, సీనియర్ కాంగ్రేస్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కుక్కదూవు సోమయ్య, కౌరంకొండ వెంకటేశ్, కృష్ణ యాదవ్, చిక్క స్వామి, మాజీ మున్సిపాల్ చైర్మన్ దొనకొండ వనిత రాములు, భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్, మాజీ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, జిల్లా యువజన కాంగ్రేస్ అద్యక్షులు బర్రె నరేష్ , అసేంబ్లీ యువజన కాంగ్రేస్ అధ్యక్షులు అవైసి చిస్తి, భువనగిరి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం మహేష్, రాజు, ఎడమ పవన్ తదితరులు పాల్గోన్నారు.

## ఐఏఎస్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనారు. సునీల్ శర్మ, ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎండోమెంట్, ఎక్సైజ్ మొదటగా, ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారంగా పూర్ణకుంభంతో స్వాగతంపలికి తదుపరి ప్రత్యేక వేదాశీర్వచనముచేశారు. ఆలయ ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. కొండ పై అనుబంధంగా కొనసాగుతున్న శివాలయంలో కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి, రామకృష్ణారావు, ఆర్చకులు, వేదపండితులు, ఆలయఅధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఒక లక్ష యాభై రూపాయల సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన వేధిక, రేకుల షెడ్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు, పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు, నియోజకవర్గంలో గల అన్ని పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముందుగా ఆయనకు ఎన్సిసి విద్యార్థులు గౌరవ వందనం తెలిపి ఘన స్వాగతం పలికారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామానికి చెందిన బడే నాగరాజు (30) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద అయిన అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో గ్రామం లోని వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.55000ల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. గతంలో కూడా గ్రామంలో వాట్సాప్ గ్రూప్ ద్వారా కొంత మందికి సహాయం అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం సత్యం యాదవ్, ఆదిములం వెంకటేష్, బడే నరేష్, ముద్దం సత్తయ్య, సందీప్, విజయ్ కుమార్, కిరణ్, మందాడి బాను, వంశీ పాల్గొన్నారు.

## అంకిత భావంతోనే ప్రజల్లో గుర్తింపు

### ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అంకితభావంతో అధికారులు పనిచేసినప్పుడు ప్రజల్లో గుర్తింపు వస్తుందని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు .సోమవారము ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవో బాల శంకర్, ఎస్ఐ విక్రం రెడ్డిల వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారుల పాత్ర కీలకమని అన్నారు. మండల అభివృద్ధిలో అధికారులు చేసిన సేవలను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారిని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీడీవో ఆర్.భాస్కర్, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్ ,సూపరిండెంట్ చంద్రమౌళి, ఎంపీ ఓ మసీద్, సామ రవీందర్ రెడ్డి , పాటి సుధాకర్ రెడ్డి ,నోముల మాధవరెడ్డి, ఏఈ వెంకటేశం, ఏవో ఎజాజ్ అలీఖాన్, చంద్రకళ, అపర్ణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్యమైన ఆహారంతో రక్త హీనతకు చెక్

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ ః సమతుల్యమైన ఆహారంతో రక్త హీనతకు చెక్ పెట్టవచ్చని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ అన్నారు. పిడి పల్లి జెడ్పీహెచ్ఎస్, రక్తహీనత కెజిబివి బాబుసాహెబ్‌పేటలో ముక్త్‌భర్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా స్క్రీనింగ్ చేయడం పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ శైలజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ఫార్మసిస్ట్ శైలజ, అన్నం అంజమ్మ పాల్గొన్నారు.



సూర్య



# అండర్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట)గ్రామంలో అండర్ డ్రైనేజి పనులను ప్రారంభించి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఎమ్మెల్యే గెలిచిన తరువాత గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజిను మంజూరు చేసినారు. అట్టి పనులను కూడా 15 రోజుల క్రిందట ప్రరంభించడం జరిగింది. గ్రామంలో అండర్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, ఎంపిడిఓ సుజాత, తీదేడు తాజా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఏ.ఈ.జీవన్ సింగ్, ప్రత్యేక ఆఫీసర్ గోవిందా రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లి నర్సింహ రెడ్డి, అశోక్, బుడిగా మల్లేష్, దాసరి మారయ్య, శివర్ల శంకర్ యాదవ్, కొరివి యాదగిరి, గునమోని శ్రీనివాస్ ముదిరాజ్, ఈడమోని శ్రీనివాస్ యాదవ్, చికిలం శ్రీను, గునమోని వెంకటేష్, ఐతమోని వెంకటయ్య, మల్లిగారి యాదయ్య, సందే బిక్షం, వెంకటయ్య, బలగొని శ్రీనివాస్, నర్సింహ, దాసరి మల్లేష్, ఉడుత లింగయ్య, శివర్ల అంజయ్య, పల్లా వెంకటయ్య, దాసరి రాజు యాదవ్, దాసరి యాదయ్య, మెరిక లచ్చయ్య, బెక్కం శ్రీను, కాయితి వెంకట్ రెడ్డి, రాశిక వెంకటేష్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకన్న పద్మల కూతురు అక్షయ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సోమవారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గ్రంథాలయ సంస్థల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, జలగం యోగానందం, నారగాని యాకస్వామి, పసుల వెంకన్న, లింగాల రాములు, చిర్ర శ్రీనాథ్, పసుల అశోక్ యాదవ్, పసుల రవి యాదవ్, అంజి, మల్లేష్, మూరగుండ్ల జనార్ధన్, వెంకన్న, నాగలింగం, బద్రి, భద్రాచలం, నగేష్, రాజేష్ పాల్గొన్నారు.

## 6వ డాక్టర్స్ ప్రీమియర్ లీగ్‌లో

# టోర్నమెంట్‌లో నీలగిరి ఐఎంఎ డాక్టర్లు ప్రథమస్థానం

నల్లగొండ అర్బన్ మేజర్ న్యూస్ః ఉమ్మడి నల్గొండ జిల్లాకి చెందిన 5 టీంలు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో నల్గొండ ఛాంపియన్స్, మిర్యాలగూడ మాస్టర్స్, సూర్యపేట సన్‌రైజర్స్, కొదాడ కింగ్స్, దేవరకొండ డేర్ డెవిల్స్ జట్లు పాల్గొన్నాయి. పోటాపోటీగా సాగిన ఈ క్రీడల్లో నల్గొండ ఛాంపియన్స్ ప్రథమ స్థానంలో నిలిచి



ట్రోఫీని అందుకుంది. రెండవ బహుమతి దేవరకొండ డేర్‌డెవిల్స్, ఈ కార్యక్రమాన్ని చాలా క ష్టంతో ప్రతిభతో ఎంతో శ్రమించి దేవరకొండ ఐఎంఎ డాక్టర్లు బాబురామ్, డాక్టర్ వెంకట్‌రెడ్డి, మరియు వారి మిత్రబృందం కలిసి విజయవంతంగా కావలసిన ఏర్పాట్లు చేసి డాక్టర్ల మన్ననలు పొందగలిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాములు నాయక్, మూర్తి, విజయ్, వెంకట్‌రెడ్డి, వేణుధర్ రెడ్డి, అశ్విన్, హర్ష, సురేష్, సుధీర్, సంతోష్, రామ్, మనోహర్, నాగేంద్రబాబు, కృష్ణ, శశి, శ్రీను, మధు, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వస్యవాచనంతో ప్రారంభమైన పాతగుట్ట బ్రహ్మోత్సవాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ అనుబంధం ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారివార్షికబ్రహ్మోత్సవాలుప్రారంభమయ్యాయి. స్వస్తివాచనంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు ఆలయ అర్చకులు. నేడు ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 25వ తేదీ వరకుకొనసాగనున్నాయి. అలాగే ఫిబ్రవరి 21తేదీన ఎదుర్కోల్లు, 22వ తేదీన తిరుకళ్యాణం, 23 తేదీన దివ్య విమాన రథోత్సవం జరగనున్నాయి. సోమవారం స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 25 తేదీన అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగియనున్నాయి. ఆలయ ముఖ మండపంలో స్వామి, అమ్మవార్ల వేంచేపు చేసి స్వస్తి,పుణ్యావాచనం, రక్షా బంధనం గావించారు. అనంతరం పండితులకు దీక్షా వస్త్రాలను అందజేశారు. ఈ నెల 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు లక్ష్మినరసింహాచార్యులు, కాందూరి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

# రామడుగు పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పరిధిలోని రామడుగు పాఠశాల విద్యార్థులే ఉన్నత అధికారులుగా విద్యాధికారులుగా ఒకరోజు విధులను నిర్వహించినారు. పాటలు నృత్యాలతో అలరించారు. ఈ ఒక్కరోజు నిర్వహించిన విధులలో ఉపాధ్యాయులు ఎలా బోధిస్తారు అనే విషయాన్ని కూడా విద్యార్థులు తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా మోక్షిత. మండల విద్యాధికారిగా మధురిమ, మండల నోడల్ ఆఫీసర్‌గా లుక్ జాన్, హెడ్మాస్టర్ గౌతమ్, స్కూల్ హెచ్ ఎం.గీత, ఉపాధ్యాయులుగా ప్రణవి, మోక్ష, నవనీత, హిందూ, హనుమంతు ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, శ్రీరాములు, అరుణ, రామేశ్వరి, సైదమ్మ బహుమతులు ప్రధానం చేయడం జరిగినది.



# పలు గ్రామాలకు సీ.సీ.రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో ఒక కోటి 50 లక్షల నిధులు మంజూరు

## - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో సీ.సీ.రోడ్ల నిర్మాణానికి మహార్దశ పట్టనుంది. మండలంలోని పలు గ్రామాలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి సీ.సీ.రోడ్ల నిర్మాణం కోసం ఒక కోటి 50లక్షల రూపాయలు నిధులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరు అయినాయి. గ్రామాల వారీగా సీసీ రోడ్ల నిర్మాణం కొరకు కేటాయించిన నిధులు కల్వలపల్లి, పులిపలుపుల, సింగారం, ఊకోండి, పలివెల, చలిమెడ, వెల్మకన్నె, కొరటికల్ గ్రామాలకు 10.లక్షలు చొప్పున మంజూరు కాగా మునుగోడుకు 30.లక్షలు గూడపూర్, కొంపల్లి, కోతులారం కల్వకుంట్ల, చోల్లేడు చీకటిమామిడి, ఎలగలగూడెం ఇప్పర్తి గ్రామాలకు 5.లక్షల చొప్పున మంజూరు అయినాయి. దీంతో గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా రథోత్సవం

## ఆకట్టుకున్న మహిళల కోలాటాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర స్వామి 47వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారము స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీత వారి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో భాగంగా రథాన్ని సుందరంగా పూలతో అలంకరింపజేసారు. మేళతాళ మృదంగ వాయిద్యాల మధ్య మహిళ కోలాటాల ఆటలతో నగరపురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల కోలాటాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమంలో మహిళలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంగలనీరాజనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్, దేవాలయ ఉపాధ్యక్షులు భోగచంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, ధర్మకర్తలు మంగళపల్లి రమేష్, భారత బాల రత్నం, పాలాది యాదగిరి, సీత కృష్ణ, భువనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి గుండు బాల నరసింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, నాయకులు వివిధ భజన మండలి సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని పాత ఊరిలో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి చత్రపతి శివాజీ చిత్రపటాన్ని వాహనం పై ఉంచి డిజె సౌండ్‌తో పట్టణంలో శోభయాత్ర ర్యాలీగా ఊరీతలూగించారు. కొండమల్లెపల్లి చౌరస్తాలోని నాలుగు రోడ్లలో చత్రపతి శివాజీ శోభయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కొండమల్లేపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ రామ్మూర్తి, కార్యకర్తలు కుంభం యాదగిరి గౌడ్, ఎండి జహీర్, బోడ కృష్ణ, కొత్త అఖిల్, భరత్, చందు, గోపి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



***నల్గొండ టౌన్ :*** చత్రపతి శివాజీ మహారాజ్ జ యంతి సందర్భంగా సోమవారం నల్గొండ పట్టణంలో గల శివాజీనగర్ సెంటర్‌లో గల శివాజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ శ్రీరాం సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ పాల్గొన్ని మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి యువత పెడదారి పడుతుంది సందర్భంలో శివాజీ మహారాజు లాంటి వారి చరిత్రని చదవాలని భారత రామాయణ భాగవతాలను చదివి ధర్మం పట్ల దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవించే విధంగా తయారు కావాలని దేశాన్ని ధర్మాన్ని కాపాడవలిసినా బాధ్యత యువతపై ఉందని జాతీయ భావాన్ని అలవరుచుకోవాలి కోరారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్త లింగస్వామి, లింగస్వామి, చింత హరి ప్రసాద్, కొత్త రాములు, స్వామి, గణేష్, శాంతి స్వరూప్, హిందూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

***నూతనకల్ :*** మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమ



వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ మేనేజర్ తుమ్మ చిరంజీవి, బొడ్డుపల్లి అంజయ్య, మారగాని సైదులు, పయ్యావుల సురేష్, తాళ్లపల్లి శ్రీను, లింగయ్య, నకిరేకంటి రవి, దాసు తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** శ్రీ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యాదగిరిగుట్టా పట్టణంలో సోమవారం రోజు భజరంగ్దళ్ ఆద్వర్యంలో పట్టణంలో గుండ్లపల్లి నుండి యాదగిరిపల్లి వరకు సుమారు 100 బైకులతో శివాజీ ప్రతిమతో ర్యాలీ తీయడం జరిగింది. శివాజీ నీ స్పూర్తిగా తీసుకొని ప్రతి హిందువు తన ధర్మం కోసం పాటు పడాలని ఈ సందర్భంగా కర్రే ప్రవీణ్ పిలుపుని ఇచ్చారు. విహెచ్‌పి పట్టణ అధ్యక్షుడు రాఘవుల



సాయి కిరణ్ భజరంగ్దళ్ పట్టణ అధ్యక్షుడు హరీష్, గీస ఆనంద్,బుచ్చి బాబు, సుధగాని శివ ,శ్రీశైలం,కర్రే శ్యామ్,శరత్ రెడ్డి, ధారల కిట్టు, గణేష్, ఉపేందర్ రెడ్డి, జెల్లా భాను, సందే శివ, బొమ్మనమైన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

***దేవరకొండ :*** హైందవ జాతి రక్షణే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన







ధీరుడు... ఛత్రపతి శివాజీ మహారాజ్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే ధర్మ రక్షణే ధ్యానంగా తపించిన ధర్మ వీరుడు, హిందుత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా జాతి పౌరుషాన్ని చాటిన శత్రు భయంకరుడు, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్ని అన్నారు. స్థానిక కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్, సీనియర్ నాయకులు నీలా రవి కుమార్, యండి ఇమ్రాన్, ఇర్గదిండ శ్రీను, జానీ, నేనావత్ గణేష్, రాజు తదితరులున్నారు.

***చౌటుప్పల్ :*** చౌటుప్పల్ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో




చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఆలే చిరంజీవి, ఆకాష్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి లు కలిసి ఛత్రపతి శివాజీ 394 జయంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలె చిరంజీవి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ పేరు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొపంప పేరు అని అన్నారు. ఈ పేరు వింటేనే భారతావణి పులకరించిపోతుందన్నారు. అనంతరం దుబ్బాక ఆకాశ్‌రెడ్డి మాట్లాడుతూ మొగలుల దాడుల నుండి హిందూ మతాన్ని రక్షించిన ఘనత మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీకే దక్కిందన్నారు. మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి పాటించిన సాహసి, సహనశీలి, వీరుడు ఛత్రపతి శివాజీ అని యుద్దంలో గెలుపుతప్ప ఓటమి ఎరుగని ధీరుడు, యోధుడు అని కొనియాడారు. అనంతరం చత్రపతి శివాజీ చరిత్రకు సంబంధించిన పుస్తకాలను విద్యార్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శివాజీ సేన అధ్యక్షులు అక్కెనపల్లి శివ, సంఘం రాష్ట్ర నాయకులు చిలుకని యువరాజ్, మలిగే ఉదయ్, భాతరాజు భాను, సాయి, కేతరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సోమవారం తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు భాషా చైతన్య సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ ఎరుపంటే ఎవరికి భయం అది నా తల్లి భరత మాత నుదుట సింధూరం అని శత్రువులకు సవాల్ విసిరిన మరాఠా యోధుడు, భారతీయుల హృదయ చక్రవర్తి, భాతర మాత ముద్దు బిడ్డ శివాజీ అని కొనియాడారు. ధైర్యానికి, దేశభక్తికి, దైవ భక్తికి, ధీరత్వానికి ప్రతీయ అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ బాటలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు. శివాజీ జీవిత చరిత్రను నేటి యువత ప్రతీ ఒక్కరూ చదివి ఆచరించాలని కోరారు. శివాజీ అభిమానులతో వచ్చే జయంతి నాటికి మోత్కూరులో శివాజీ కాంస్య విగ్రహ ఏర్పాటుకు కృషి చే స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ అభిమానులు బోడ బాబు రావు, కోమటి జనార్ధన్, అన్నందాసు మత్స్యగిరి, కోమటి అనిల్, చిలకమర్రి బాబు చారి, మారబోయిన నాగరాజు, జినుకుల మత్సగిరి, గౌస్‌శ్రీను, ఉమేష్, రవి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంతో ఓబిసి కో-అర్డినేటర్ బెండ శ్రీకాంత్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం ప్రారంబోత్సవం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డితో రాష్ట్ర ఓబిసి కో-అర్డినేటర్ బెండ శ్రీకాంత్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాటలాడుతు పరిపాలన సౌలభ్యం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం ప్రజలకు ఎంతోగా ఉపయోగపడుతుందని తెల్పారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలు ఎమ్మెల్యేను భువనగిరిలోనే కలవ వచ్చునని తెల్పారు. ఎమ్మెల్యే సహకారం తో భువనగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని తెల్పారు.

# "పారుజాత మల్టీస్పెషాలిటి హస్పటల్"ను ప్రారంబించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీ 8వ వార్డులో నూతనంగా నెలకోల్పిన ప్రైవేటు ఆసుపత్రి పారుజాత మల్టీస్పెషాలిటి ఆసుపత్రిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాటలాడుతు భువనగిరి పట్టణంలో ప్రజల సౌకర్యార్దం ఏర్పాటు అవుతున్న ఆసుపత్రి పారుజాత హస్పటల్ యాజమాన్యంపకు శూభాకాంక్షలు తెల్పి,పేద ప్రజలకు సేవ తక్కువ ఖర్చుతో కూడిన ఆకోగ్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యంనుకు సూచించారు. ఈ ప్రారంబోత్సవంలో వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి, భువనగిరి మున్సిపాలిటి కాంగ్రేస్ ఫ్లోర్‌లీడర్ ప్రమోద్ కుమార్, సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కనకుంట్ల బాబురావు, మాజీ వైస్ ఎంపిపి మొడెపు శ్రీనివాస్, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు కనకుంట్ల కొండల్ తరుణ్, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# పల్లె నాగేశ్వరరావుకు పలువురి అభినందనలు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : హైకోర్టు పీపీగా భాధ్యతలు చేపట్టిన తొగర్రాయి గ్రామ వాసి పల్లె నాగేశ్వరరావును పలువురు హైదరాబాద్‌లో కలిసి అభినందనలు తెలిపారు. ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కమతం వెంకటయ్య, నరేష్, ప్రభాకర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారులను సన్మానించిన నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల అభివృద్ధి అధికారి సునీత, మండల ఎస్ఐ జూకూరు సైదులును ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, ఎర్ర పహాడ్ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్‌లు సోమవారం పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ లావణ్య, గుండా శరత్, గౌడిచర్ల మోజేష్, సతీష్ కొమ్మనబోయిన అనిల్, కుంట చంద్రారెడ్డి, పవన్, శ్రీధర్, లింగయ్య, లవన్, కార్తీక్, దిలీప్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి బిల్వపత్రాలతో పూజలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 28,69,118.

# నేటి యువత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను ఆదర్శంగా తీసుకోవాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : సమాజంలోని నీటి యువత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను ఆదర్శంగా తీసుకోవాలని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



అన్నారు. సోమవారం వెల్లంకి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం చాలా సంతోషమని, 86 ఏళ్ళ వయసులో కూడ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య తన ఊరులో గ్రంథాలయం ఏర్పాటు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.

# తన పాటల రచనలతో సమాజానికి దోహదపడుతున్నాను

## సినీ గేయ రచయిత కనుకుంట్ల సుభాష్ చంద్రబోస్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తను సినీ పాటల రచనలతో సమాజానికి దోహదపడుతున్నాని, సినీ గేయ రచయిత కనుకుంట్ల సుభాష్ చంద్రబోస్ అన్నారు. సోమవారం మండంలంలోని వెల్లంకి గ్రామానికి విచ్చేసి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఆనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను కూడా తన సొంత ఊరులో గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి రచయితనయ్యాలని, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను ఆదర్శంగా తీసుకొని సొంత ఊరిలో నూతనంగా గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారని, సుభాష్ చంద్రబోస్ అన్నారు. తన రచించిన పాటలు సమాజంలోని ప్రతి ఒక్కరికి మంచి చేకూర్చే విధంగా ఉంటాయని ఆయన అన్నారు. తాను కూడా కష్టపడి చదివి సీనీ రచయితను అయ్యారని ప్రతి ఒక్కరు తెలుగును మరువద్దని తెలుగులో మాట్లాడాలని, సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈసందర్భంగా సుభాష్ చంద్రబోస్ పలు చిత్రాల్లో రచించిన పాటలను పాడారు.

## గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని ప్రగతి నగర్ కాలనీలో గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమారెడ్డి చేతుల మీదగా ప్రారంబించినారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు మువదుగా గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రాల సంతోష్ కుమార్,శ్రీనివాస్‌లను అభినందించారు.ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఎంతైన అవసరం అని అన్నారు.ఈనంతరం సంతోష్ కుమార్ మాటలాడుతు ఈ సీసీ కెమెరాలను సుమారుగా 10లక్షల రూపాయాలతో వార్డులో ఏర్పాటు చేయడం జరిగినదని తెల్పారు తమ ఫౌండేషన్ ద్వార వార్డు ప్రజలకు ఇప్పటికే అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగినదని తెల్పారు.ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,మాజీ భువనగిరి మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్, సీనియర్ కాంగ్రేస్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఈరపాక నరసింహ, పిట్టల బాలరాజు, దొనకొండ వనిత రాములు, కుక్కదూవు సోమయ్య తదితరులు పాల్గోన్నారు.

# కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఎన్నికకు మార్గం సుగుమం

## ఓరుగంటి శ్రీనివాసరెడ్డికి లైన్ క్లియర్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఎన్నికకు మార్గం సుగుమంగా మారింది. గత నెల 30వ తేదీన అవిశ్వాస తీర్మానం గురించి గత చైర్మన్ కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. అట్టి స్టేను కోర్టు కొట్టేయడంతో అవిశ్వాసం నెగ్గినట్లయింది. అన్నీ అనుకూలిస్తే ఈ వారంలో నూతన చైర్మన్‌ను ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దాదాపుగా ఓరుగంటి శ్రీనివాసరెడ్డి సొసైటీ చైర్మన్‌గా ఎంపికయ్యే అవకాశం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రానున్న లోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యం

## జిల్లా కలక్టర్

నల్గొండ బ్యూరో



రానున్న లోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యమని జిల్లా కలక్టర్ హరిచందన దాసరి అన్నారు. నోడల్ అధికారులందరూ వారి బాధ్యతలను , వారి పాత్రను తెలసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని తెలిపారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 20 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగ ఓటర్ల హోమ్ ఓటింగ్ విధానం ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యతపై డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్య సంస్థలలో అవగాహన కార్యక్రమాల నిర్వహన రూపొందించడం. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు మొదలగునవి. రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు, జెడ్‌పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అడ్లూరు (కె) గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

## ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య

కోదాడ, మేజర్ న్యూస్ : అడ్లూరు (కె) గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ కృష్ణ కుమారి శేషు, తూమాటి వరప్రసాద్ రెడ్డి, రేవూరి వెంకటాచారి, సర్పంచ్ తిరపయ్య, రామకృష్ణ, ప్రత్యేకాధికారి, కార్యదర్శి పాల్గొన్నారు.



## అంతర్జాలంలో పదవ తరగతి మార్కుల నమోదు ప్రక్రియ పరిశీలన



నూతనకల్, మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను అంతర్జాలంలో నమోదు చేసిన ప్రక్రియను మండల మానిటరింగ్ అధికారి శివయ్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాతశాల వెంకేపల్లిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే నమోదు చేయాలని అన్నారు. సబ్జెక్ట్‌ల వారీగా 20 మార్కులకు వేసిన రికార్డులను, ప్రాజెక్ట్ వర్కుకు సంబంధించిన వివరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృంద సభ్యులు బాసిత్ అలీ, బోస్ బాబు, షాబుద్దీన్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, సోమయ్య, రజిత, జయమ్మ, అవిలయ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డు కౌన్సిలర్ అవంచిక క్రాంతి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ చేరిక



భువనగిరి, మేజర్‌న్యూస్ ః రోజు రోజుకు భువనగిరి మున్సిపాలిటిలో కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే పలువురు చేరుతుండడంతో ,మిగిలిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు తామ దారి చూకుంటున్నారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 33వ వార్డు కౌన్సిలర్ అవంచిక క్రాంతి కూడ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు.కౌన్సిలర్‌తో పాటుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ప్రమోద్ కుమార్ పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

## 27న మాదిగ, మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### – సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జీ పల్లెటి లక్ష్మణ్ మాదిగ

చివ్వెంల మేజర్ న్యూస్ః ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు చివ్వెంల మండల అధ్యక్షులు ఏర్పుల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం కరపత్ర ం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జీ పల్లెటి ల క్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఈ నెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశాలి భవనం పిఎస్ఆర్ సెంటర్‌లో జరగబోయే జిల్లా సదస్సుకు మేడి పాపన్న గారు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలు ఎమ్మార్పీస్ కార్యకర్తలు గ్రామ మండల నియోజకవర్గ కమిటీలు విద్యార్థులు మాదిగ ఉద్యోగస్తులు, మహిళలు, యువసేన కార్యకర్తలు అనుబంధ సంఘాలు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంపంగి సతీష్, మహేందర్, రాము, బుర్రి వరుణ్, బచ్చలి లచ్చయ్య, వల్దాస్ వెంకన్న, అయోధ్య చిన్న లచ్చయ్య, కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవం





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని రామ్మూర్తి నగర్‌లోని బావి వద్ద స్నానాలు చేయించి ఆరట్టు ఉత్సవం జరిపారు. దాతలు కందిబండ మోహన్ రావు, రావెళ్ల కృష్ణారావు, అమృతరెడ్డి, వెంకటసూర్యారెడ్డి, పలువురి దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి, కొక్కు లక్ష్మీనారాయణ, దంతాల నాగయ్య, కోట రామ నర్సింహారావు, సురభి నర్సయ్య, ఈదులాపురం శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఓరుగంటి శ్రీనివాసరావు, గజ్జి సోమేశ్వరరావు, సత్తు నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభం



తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః మండలంలోని గరికనేటి తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి సిసి రోడ్డు పనులను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలన్నీ సస్యశ్యామలంగా, సుందరంగా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలూనాయక్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల నాయకులు నెమలి శ్రీధర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, శౌరి నాయక్, నాగేశ్వర్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు బానావత్ బాలు నాయక్, సపావట్ బాలు నాయక్, సపావట్ రవి నాయక్, ఏఈ సైదులు, సెక్రటరీ రాజు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. .

## కుటుంబం కన్నా పార్టీకే ప్రాధాన్యత

### పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు

### మందడి మరణం పార్టీకి తీరనిలోటు

### – సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి

చండూర్ మేజర్ న్యూస్ః స్వర్గీత కామ్రేడ్ మందడి నరసింహారెడ్డి కుటుంబం కన్నా పార్టీకి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని, పేద ప్రజలకు అనునిత్యం అండగా ఉంటూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, అమరుడు మందడి నరసింహారెడ్డి అని



సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మందడి నరసింహారెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని చండూరు మండల కేంద్రంలో ఉన్న నర్సింహారెడ్డి స్మారక స్థూపానికి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలు సంయుక్తంగా మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను అప్పగిస్తే తూచా తప్పకుండా చేసే వారన్నారు. ఈ వర్ధంతి సభలో నలపరాజు రామలింగయ్య, అంజా చారి, తిరుపారి వెంకటేశ్వర్లు, బొల్లూరి నర్సింహా, గురుజ రామచంద్రం, బ్బనాగోని గాలయ్య, శ్రీనివాస్, గిరి రాము, నలపరాజు సతీష్, కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పురపాలక పరిధి 113, 114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పురపాలక పరిధి 113,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్లకు చౌటుప్పల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్ సోమవారం భువనగిరిలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పురపాలక పరిధి 113,114 సర్వే నెంబర్లలో గత కొన్ని రోజుల క్రితం ఆర్డీఓ జిల్లా సర్వేయర్లతో సర్వే నిర్వహించి హద్దురాళ్లు నాటితే కొంతమంది అట్టి ప్రభుత్వ భూమిలో హద్దురాళ్లని తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. 113 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఇప్పటికీ కూడా నిర్మాణాలను కూల్చివేయడం లేదని వాపోయారు. అంతేకాకుండా చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయిత ఉన్నప్పుడు 311,280,08,13 సర్వే నెంబర్లలో అప్పుడు కొంత మంది రియాల్టర్లు చేసిన వెంచర్లలో ప్రభుత్వ భూమి 10% భూమిని ప్రభుత్వానికి కేటాయించడం జరిగిందని, అట్టి భూమిని గుర్తించి ప్రభుత్వం అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని 113,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని అందులో అక్రమ నిర్మాణాలు చేసిన వాటిని కూల్చివేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశానని తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేతం

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన సూర్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, నల్ల నరసింహులు సోమవారం బాధితుని పరమార్శించి వారికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎల్లప్పుడు కాపాడుతూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, చేవెళ్లి శివకృష్ణ, మండల కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, యూత్ అధ్యక్షులు జిల్లా నాగరాజు రెడ్డి, కందగట్ల చరణ్, తుడిమెల్ల సత్యనారాయణ, దేవరకొండ శ్రీకాంత్, చొప్పరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ నూతన శివాలయంలో ఘనంగా సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల నూతన శివాలయంలో సోమవారం శివ భక్తులు ఘనంగా వేద పండితుల మంత్రోచ్చారణలతో సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు పాల్గొని గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి విగ్రహ దాత కానుగు నరసింహ పార్వతి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సురేందర్, మధు, బూరుగు సాయి, నరసింహ, గజేంద్ర, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్ కుమార్, అధిక సంఖ్యలో స్వాములు శివ భక్తులు పాల్గొన్నారు.

### లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ ఆధ్వర్యంలో

# కుట్టు శిక్షణ ప్రారంభం




నల్లగొండ, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెసిడెంట్ సింగం లక్ష్మి ఇంట్లో జిల్లా గవర్నర్ ఆఫీషియల్ పర్మనెంట్ సఖీ ట్రైనింగ్‌ను ప్రారంభించారు. గవర్నర్ లయన్ సిహెచ్ శివప్రసాద్ అఫీషియల్ విసిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే క్లబ్ ఆధ్వర్యంలో 158 సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. పర్మినెంట్ ప్రాజెక్ట్‌గా పేద మహిళలకు కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా కుట్టు శిక్షణా కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్ గోలి అమరేందర్ రెడ్డి, జిఎటి సభ్యులు కొండపల్లి రేణుక, జెల్లా దశరథ, కోడె సతీష్ కుమార్, పున్నం వెంకన్న, అశోక్ రెడ్డి, సింఘం లక్ష్మి, ఏచూరి శైలజ, చిలువేరు చంద్రావతి, జెల్లా ఇంద్ర, పుష్పా డేనియల్, గోలి రజిని, వనామా శోభ, బండారు పుష్ప, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఉచిత కుట్టు శిక్షణ కోసం ఎస్‌బిఆర్ ఫంక్షన్‌హాల్ విద్యానగర్‌లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సభ్యులు తెలిపారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సోమవారం తుంగ తుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బోయిన అజయ్ కూతురు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని అక్షింతలేసి ఆశీర్వదించినారు. కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, రేటినేని శ్రీనివాసరావు, పెండెం రామ్మూర్తి, కొండా రాజు, రాంబాబు, రామచంద్రు, నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన డీఎస్పీని సన్మానించిన మండల నాయకులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట నూతన డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.రవిను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణా రెడ్డి, యువజన నాయకులు జటంగి గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి వారి సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్జీదారులు సమర్పించిన ఆర్జీలపై జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా అధికారులు హాజరై ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.

# ఊరుకే పేరు తెచ్చిన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కోనూరు లక్ష్మణ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామానికి పేరు తెచ్చిన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కోనూరు లక్ష్మణ్ అన్నారు. సోమవారం వెల్లంకి గ్రామానికి విచ్చేసి ఆయన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ఏర్పాటు చేసిన సాయి సాహితీ గ్రంథాలయన్ని ఆయన ప్రారంభించారు ఆనంతరం జరిగిన కార్యక్రమంలో జస్టిస్ కోనూరు లక్ష్మణ్ మాట్లాడారు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య సాహిత్య రంగంలో కవిగా రచయితగా రాణించి తన సోంత ఊరులో గ్రంథాలయం ఏర్పాటు చేశారని, తన గురువు ఈవయసు పదిమందికి గ్రంథాలయం రూపంలో సాహిత్యాన్ని అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్ళారాన, అందుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీమని, జస్టిస్ కోనూరు లక్ష్మణ్ అన్నారు.

# ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఎస్వీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర్‌రావు, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం ముత్తవరపు రామారావు హాజరై మాట్లాడారు. విద్యా సంస్థల చైర్ పర్సన్ సంధ్య, ప్రిన్సిపాల్ వల్లి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### చింతపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవర కొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల వ్యాప్తంగా సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. గోడకండ్ల,వీటి నగర్‌లో ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలంలో 5500 భారీ మెజార్టీ ఇచ్చినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. గోడకొండ్ల గ్రామ అభివృద్ధికి, అదేవిధంగా వేణుగోపాల స్వామి దేవాలయం, కొండపైన వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తన సాయ శక్తులకు చేస్తానని, జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా పోలీసులు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా. జాతరకు కొండపైకి వెళ్లే దారిలో 8,50,000 సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. త్వరలోనే బ్రహ్మోత్సవాలకు సంబంధించి రివ్యూ మీటింగ్ నిర్వహిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, స్థానిక నాయకులు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, అంగరేకుల నాగభూషణం, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు. ఊరే యాదయ్య గార్డెన్లో సాయంత్రం సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ వేణుగోపాల స్వామి, వెంకటేశ్వర స్వామి చైర్మన్లను, ధర్మకర్తలకు ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ ఊరే లక్ష్మణ్, ధర్మకర్తలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల కృష్ణ, స్టార్ టీవీ. ఆంజనేయులు కే.జంగయ్య, నారాయణ చారి, భాస్కర్ శర్మ తదితరులు ఉన్నారు. అదేవిధంగా వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ అంగిరేకుల గోపాల్, ధర్మకర్తలు రాము, ఉమా, వెంకటయ్య, జంగయ్య,యాదయ్య, మల్లేష్, ప్రవీణ్ శర్మ తదితరులు ఉన్నారు. మల్లారెడ్డిపల్లి, చింతపల్లి, వెంకటం పేట, గౌరారం, పీకే.మల్లె పెల్లి, పోలేపల్లి రాంనగర్, గోడకొండ్ల, విటి.నగర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మండల అధ్యక్షుడు నాగభూషణం, దేవరకొండ డివిజన్ నాయకులు కిన్నెర హరికృష్ణ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, జితేందర్ రెడ్డి, మునుకుంట్ల శేఖర్, అంగిరేకుల గోవర్ధన్, తక్కలపల్లి నర్సిరెడ్డి, ఊరే లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తదితరులు ఉన్నారు.

# మెడిసిన్స్ సీజ్ చేసిన అధికారులు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : మూడు రోజుల క్రితం కీర్తన మెడికల్ షాపును అధికారులు సీజ్ చేశారు. కాగా సోమవారం ఓ హాస్పిటల్ గదిలో మెడిసిన్స్ ఉంచి అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న జిల్లా అధికారులు తనిఖీలు చేసి మెడిసిన్స్ సీజ్ చేశారు. జిల్లా అధికారి సురేందర్ మాట్లాడుతూ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.